నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1 యాదాద్రిభువనగిరి
బుధవారం 23 ఆగస్టు 2023



ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రానున్న ఎన్నికల్లో నల్లగొండ శాసనసభ నియోజకవర్గం నుండి రెండో మారు అభ్యర్థి గా ప్రకటించినందుకు గాను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మంగళవారం ప్రగతి భవన్ లో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తో కలసి బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలసి కృతజ్ఞతలు తెలిపారు.

24న జాబ్ మేళా

నవతెలంగాణ- నల్గొండ కలెక్టర్

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ రోడ్డులోని ఐటిఐ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల స్త్రీ, పురుషులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ సెట్ తో సూచించిన తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9030206741 ను సంప్రదించాలని తెలిపారు.



వీళ్లెక్కడా..దొంగలురా..బాబు

- టాంగ్ క్లినర్, గ్లౌజులు, టోపి ఆయుధాలు
- 20 ఇండ్లకు పైగా దొంగతనాలు
- అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్
- 60 లక్షల సొత్తు, కారు, బైక్ స్వాధీనం

నవతెలంగాణ-మిర్యాలగూడ


సాధారణంగా మనం టంగ్ క్లీనర్ తో నాలుకను శుభ్రం చేసుకుంటాం. గ్లౌసులను బైక్ రైడింగ్ కు వెళ్లినపుడు చేతికి వేసుకుంటాం. ఎండ, వాన నుంచి రక్షణగా క్యాప్‌ను తలకు పెట్టుకుంటాం. కానీ వీరికి మాత్రం ఇవే వారి ఆయుధాలు. గంటల వ్యవధిలోనే వారి పనిని ముగించేస్తారు. వీటితో ఏం చేస్తారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. వారందరూ అంతర్రాష్ట్ర ముఠా దొంగలు.. కానీ వారిది విలాసవంతమైన జీవితం. నిత్యం కారులో తిరగడం.. హైఫై లైఫ్ గడపడం వారి హాబీ. హైవేల వెంట ఉన్న ఇండ్లే వారి టార్గెట్. ఓ ఇనుపరాడ్డు.. మూడు అడుగుల కర్ర, టంగ్ క్లీనర్స్, చేతికి వేసుకునే గ్లౌసులు, తలకు పెట్టుకునే టోపి ఇవే వారి ఆయుధాలు. అంతే గంటల వ్యవధిలోనే వారి పని కంప్లీట్ అవుతుంది. ఎలాంటి ఇంటినైనా సరే.. క్షణాల్లో గుళ్ల కావాల్సిందే. బంగారం, వెండి అభరణాలు, నగదు ఇలా వారికేది అతీతం కాదు. ఇలాంటి కరుడుగట్టిన ముఠాకు నల్లగొండ జిల్లా పోలీసు టీమ్ చెక్ పెట్టింది. ఒక్కటీ కాదు, రెండు కాదు.. ఒక్క నల్లగొండ జిల్లాలోనే 20కి పైగా ఇండ్లల్లో వారు చోరీ చేశారు. రూ.లక్షల విలువైన సొమ్మును కొల్లగొట్టారు. తీరా నల్లగొండ జిల్లా పోలీసు టీమ్‌కు అడ్డంగా దొరికేశారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ అపూర్వరావు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసారావుపేట ఎన్‌జీఓ కాలనీకి చెందిన జంగా వెంకట్‌రావు(32), అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్(29) వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. కానీ చిన్నతనం నుంచి వీరు జల్సాలకు అలావాటు పడి ఏ పని సరిగ్గా చేసేవాళ్లు కాదు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 2011లో నరసరావుపేటలో దొంగతనం చేసి జైలుపాలయ్యారు. బయటికొచ్చాక.. టీ స్టాల్ నడిపినా ప్రయోజనం లేకపోవడంతో మళ్లీ దొంగతనాలు మొదలుపెట్టారు. అయితే పల్నాడులో దొంగతనాలు చేస్తే.. దొరికిపోతామనే ఉద్దేశంతో మిర్యాలగూడకు మకాం మార్చారు. మిర్యాలగూడలోని బైపాస్ వెంట ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళలో తమ పనికానిచ్చేవారు.

టంగ్ క్లీనర్‌తో టవర్ బోల్ట్ తొలగించి ..

మొదటగా ఎంపిక చేసుకున్న ఇండ్లలోకి అర్ధరాత్రి సమయంలో ప్రవేశించి.. కిటికీని ఇనుపరాడ్డు సాయంతో పగులగొడతారు. అనంతరం కర్రకు టంగ్ క్లీనర్ కట్టి దాని సాయంతో కిటికీ టవర్ బోల్ట్‌ను తీసి.. ఆపై ఇంటి లోపలికి ప్రవేశిస్తారు. ఇక చేతికి గ్లౌజులు ధరించి బంగారు ఆభరణాలు, నగదు దొంగలిస్తారు. అలా దొంగిలించిన బంగారు ఆభరణాలను నరసరావుపేటలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో క్రికెట్ బెట్టింగ్ పెట్టడం.. జల్సాలు చేయడం వారికి షరా మాములు అయ్యింది. అయితే ఇలా మిర్యాలగూడలో 16కు పైగా ఇండ్లల్లో చోరీలు చేశారు. దీంతో ఇక్కడ నిఘా ఎక్కువ కావడంతో వారి మకాం నల్లగొండకు మార్చారు. నల్లగొండలోనూ 4 ఇండ్లకి పైగా చోరీలు చేశారు.

పారిపోతూ పోలీసుల చేతికి చిక్కి..

ఇటీవల దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు అప్పటికే దొంగిలించిన కారులో వెళుతుండగా, నందిపాడు చౌరస్తా వద్ద పోలీసు తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డారు. నిందితుల నుంచి 83 తులాల బంగారం, 8 తులాల వెండి, మారుతి స్విఫ్ట్ కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా నిందితుల నుంచి రూ.60లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. అలాగే ఈ కేసును చేధించిన మిర్యాలగూడ డీఎస్పీ పి.వెంకటగిరి, సీఐలు నర్సింహారావు, జీతేందర్ రెడ్డి అపూర్వరావును అభినందించారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒకప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. కానీ గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి క్రమంగా బీఆర్ఎస్ తిరుగులేని హవా కొనసాగిస్తోంది. అయితే నిజానికి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉంది. కానీ లీడర్ల మధ్య సమన్వయం లోపం.. గ్రూప్ పాలిట్రిక్స్.. పుణ్యమంటూ క్యాడర్‌ను పట్టించుకునే వారు కరువయ్యారు. ఇదిలావుంటే.. తాజాగా సీఎం కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాపై అందరి దృష్టి పడింది. కాంగ్రెస్ పార్టీ విషయానికొస్తే.. యావత్ తెలంగాణలో పరిస్థితి ఒక ఎత్తయితే.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పరిస్థితి మరో ఎత్తు అని చెప్పాలి. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ఖరారు కావడం వల్ల ఆ పార్టీ నుంచి బీజేపీలోకి వచ్చే నేతల సంఖ్య లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నేతల్లోకి ఎవ్వరికీ టికెట్ దక్కుతుంది..? ఇతర పార్టీల్లో నుంచి వచ్చేవారికి ఏమైనా టికెట్లు ఇస్తారా..? అన్న సస్పెన్స్ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.

- అభ్యర్థుల జాబితా కోసం వెయిటింగ్
- టికెట్ కోసం కుటుంబాల్లో కుంపటి
- బీఆర్ఎస్ రెబెల్స్ చెయ్యి అందుకునేనా

కాంగ్రెస్ @ సస్పెన్స్..

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ మొదట్నుంచీ గ్రూప్ వార్‌కు పెట్టిన పేరుగా ఉంటూ వస్తోంది. జిల్లా అంతటా ఉద్దండ నేతలే ఉన్నా. ఎవ్వరి రాజకీయాలు వారివే.. ఎవరి గ్రూప్‌లు వారివే.. చూసేందుకు పైకి కలిసే ఉన్నట్టు కన్పించినా.. ఎవరికీ ఎవరూ చెక్ పెడతారో తెలియని పరిస్థితి. అయితే ఇక్కడ ప్రధానంగా నేతలు తమ అభ్యర్థులకు టికెట్ ఇప్పించుకునేందుకు ఏలాంటి నిర్ణయం తీసుకునేందుకైనా వెనుకాడబోరనే ప్రచారం జిల్లాలో లేకపోలేదు. ఓవైపు కోమటిరెడ్డి గ్రూప్.. మరోవైపు జానారెడ్డి, ఉత్తమ్.. ఇంకోవైపు దామోదర్ రెడ్డి.. రేవంత్ రెడ్డిల గ్రూప్‌ల చొప్పున జిల్లా కాంగ్రెస్ వీడిపోయిందనే చెప్పాలి.

టికెట్ కోసం కుటుంబాల కుంపటి..

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కేటాయింపు విషయంలో గత ఎన్నికల్లో మాదిరిగానే ఈసారి సస్పెన్స్ వీడేలా కన్పించడం లేదు. నిజానికి గతంలో ఒకే కుటుంబానికి ఒక్క టికెట్ అన్న మాట తరచూ విన్పించింది. అయితే ఈ విషయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ నెలకొంటూ వస్తోంది. మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి హుజూర్‌నగర్, కోదాడ టికెట్లను ఆశిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి కుటుంబం నుంచి నాగార్జునసాగర్, మిర్యాలగూడ టికెట్లను దక్కించుకునే ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం.ఇది చాలదన్నట్టు కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీకి చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి సొంత గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం లేకపోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తమ్ కుటుంబానికి రెండు టికెట్లు ఇస్తే.. అనివార్యంగా జానారెడ్డి, కోమటిరెడ్డి కుటుంబానికి రెండు టికెట్లు ఇవ్వాల్సి వస్తుందని రాజకీయవర్గాల అభిప్రాయపడుతున్నారు.అయితే జానారెడ్డి తనయులు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడలో, జయవీర్ రెడ్డి నాగార్జునసాగర్‌లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. దానికి సంబంధించి ఇప్పటికే పాదయాత్రల పేరుతో ప్రజల్లోకి వెళ్లడం గమనార్హం.

బీఆర్ఎస్ రెబెల్స్ చేయ్యి అందుకునేనా..?

బీఆర్ఎస్ అధిష్టానం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అభ్యర్థులను ఖరారు చేయడంతో ఆ పార్టీలోని రెబెల్స్ అంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. అయితే ఇప్పటికే ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ గ్రూప్ వార్‌తో రగులుతూ వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ రెబెల్స్‌కు టికెట్ కేటాయిస్తారా..? అలాచేస్తే ఇప్పటివరకు పార్టీని మోసుకుంటూ వచ్చిన కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోవాలనే చర్చ లేకపోలేదు.ఇదిలాఉంటే.. నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం టికెట్ ఆశించి భంగపడ్డారు. వాస్తవానికి గత కొంతకాలం నుంచే ఆయన బీఆర్ఎస్ వీడి.. కాంగ్రెస్‌లో చేరుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈసారి మునుగోడు నుంచి కాకుండా భువనగిరి లేదా ఆలేరు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏదీఏమైనప్పటికీ అభ్యర్థుల జాబితా ఖరారయ్యేంత వరకు కాంగ్రెస్ నేతలను సస్పెన్స్ టెన్షన్ పెట్టిస్తోంది.



తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లు గెలుస్తాం
- నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు గెలిచి అధికారం చేపట్టబోతుందని నల్లగొండ ఎంపీ ఉత్తం కుమార్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దోపిడీకి అలవాటు పడి సాధారణ ప్రజలను హింసిస్తున్నారని ఆరోపించారు.కోదాడ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేల దోపిడీ వికృతి చేష్టలకు ప్రజలు విసిగిపోయారన్నారు.వాళ్లను ఇంటికి పంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ ఆదేశాల మేరకు పోటీ చేయడానికి తాను తన సతీమణి, కోదాడ హుజూర్‌నగర్‌లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లకు 12 క్లీన్ సిప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇ న్నా న ని ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్టు దోపిడీదారులకు, కేసీఆర్ వత్తాసుదారులకు మాత్రమే సీట్లు ప్రకటించారని, అది కాంగ్రెస్‌కు అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం నడుస్తుందని అది ఒక్కసారిగా ఆకాశానికి ఉవ్వెత్తిన ఎగిసిపడి, ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయన్నారు.కోదాడ,ముదిగొండ గ్రామంలో దళిత బందులో జరిగిన అక్రమాల పై ఆధారాలతో నిరూపిస్తే ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదన్నారు.ఈ సమావేశంలో కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్‌పద్మావతి,నాయకులు చకిలం రాజేశ్వరరావు, కక్కిరేణి శ్రీనివాస్, వేములకొండ పద్మ, చింతమళ్లరమేష్, ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంపీ

మఠంపల్లి: తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వంఅని మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ న ల వ వా ద ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 80 సీట్లుపైన గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.అధికార పార్టీ అంగబలం,అర్థబలం అధికార దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలన్నారు.ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్,ఆదూరి కిశోర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ రామచంద్రయ్య వంటిపులి శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

తీరని రైతుల గోస

- వర్షం కోసం ఆకాశం వైపు చూపు
- సాగునీటి విడుదల ప్రకటన కోసం ఎదురుచూపు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- వేలాది ఎకరాల్లో ఎండు ముఖం పట్టిన పంటలు

నవతెలంగాణ-మఠంపల్లి

తీవ్ర వర్షాభావం ..సాగర్ నీటిని విడుదల చేయకపోవడం... వెరసి రైతన్న గోస వర్ణతీతం.ఒకపక్క పొద్దస్తమనం వర్షం కోసం ఆకాశం వైపుచూడటం మరోపక్క సాగునీరు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేయకపోదా అని ఎదురుచూస్తున్నారు. రోజు,రోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. అయినా కొత్త బోర్లు వేస్తూ భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు రైతన్న. ఇప్పటికే వేలాది ఎకరాల్లో వేసిన పంటలు ఎండు ముఖం పట్టాయి. రైతన్న గోసపై నవతెలంగాణ ప్రత్యేక కథనం హుజూర్నగర్, మిర్యాలగూడ, కోదాడ నియోజకవర్గం సాగర్ ఎడమ కాలువ నీటి మీద ఆధారపడి నాలుగు లక్షల 50 వేల పైగా సాగు భూములు ఉన్నాయి. బోర్లు బావులు చెరువుల ఆధారంగా మరో 80 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుంటారు. గత దశాబ్దంగా సాగునీరు వారబందీ పద్ధతిలో విడుదల చేస్తుండడంతో వేలాది మంది రైతులు బోర్లు వేసుకున్నారు. ఈఏడాది కష్ణా బేసిన్ లో వర్షాలు లేకపోవడం సాగర్ డాం నిండాకపోయినా వర్షాలు రాకపోతాయా సాగర్ ఉండక పోతుందాఅనే భరోసాతో రైతులు బోర్లు,బావుల, చెరువుల ఆధారంగా నాట్లు వేసుకున్నారు. నియోజకవర్గంలో 1,26,000 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉండగా, మరో 30 వేల ఎకరాలకు పైన ఇతర ఆధారాలతో పంటలు పండిస్తున్నారు.ఇప్పటికే వేములూరు ప్రాజెక్టు,బోర్లు,బావల ఆధారంగా 60 వేల ఎకరాల్లో ఎకరాకు 20 వేల పైన పెట్టుబడులు పెట్టి నాట్లు వేశారు. కష్ణ ఎగువన ఉన్న అలమట్టి డ్యాం నిండి ఉంది వర్షాలు వస్తే పరిస్థితి తారుమారు అవుతుంది. అప్పటివరకు పంటలు ఎలా కాపాడుకోవాలోనే ఆందోళనలో రైతులు ఉన్నారు. ఎండలు మెండుగా ఉండటంతో భూమి నీరు ఎక్కువగా గుంజుకోవడంతో రోజుకు ఒక్క మడి తడవటం చివరి మడి తడిచేలోపు ముందు మడులు ఎండిపోవడం జరుగుతుందని రైతులు వాపోతున్నారు.సాగర్ డ్యాంలో గతంలో 480 అడుగులు 490 అడుగులు ఉన్న రోజుల్లో సాగునీరు విడుదల చేశారని ప్రస్తుతం 520 అడుగులు నీటి మట్టం ఉంది. కనీసం 15 రోజులకు ఒక తడి అయినా ఇస్తే చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు పెరిగి వేసిన పంటలు చేతికొస్తాయని, వెంటనే ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. .









అక్రమ వెంచర్లకు అనుమతులివ్వొద్దని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలోని సర్వే నెంబర్ 502లో అక్రమ లేఅవుట్‌కు అనుమతి ఇవ్వొద్దని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి గ్రామస్తులతో కలిసి మంగళవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ వెంచర్లలో అమ్మకాలు, కొనుగోలుకు అనుమతులు ఇవ్వొద్దని , చట్టపకారం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తిరుమలగిరి సాగర్ పోలీస్‌స్టేషన్‌ను నల్లగొండ ఎస్పీ అపూర్వరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణ గురించి సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఆమె వెంట మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, హాలియా సీఐ గాంధీ, తిరుమలగిరి ఎస్సై వి.సురేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన జిల్లా శంకర్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ బుధవారం జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ను కలిశారు. గత 15 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పక్షాన పనిచేస్తున్నట్లు తెలిపారు. తనకు ప్రభుత్వంలో ఏదైనా నామినేట్ పదవిని కట్టబెట్టాలని కోరారు. దీంతో స్పందించిన సీఎం వెంటనే ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును విద్యార్థి విభాగం నుంచి అవకాశం కల్పించాలని సూచించారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

- మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో మునుగోడును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి
- మూడోసారి మునుగోడులో గెలుపొందేది నేనే

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రకటించిన సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రికేసీఆర్‌ను నివాసంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , తమ కుమారుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి కలిశారు. సీఎంకు పూలబొకే అందజేసి కృతజ్ఞతలుతెలిపారు. అంతకుముందు మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి నివాసంలో పూల బొకే అందజేసిశాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపులో పాల్గొన్న తమకు కేసీఆర్ ఐదుసార్లుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారన్నారు. మునుగోడు నియోజకవర్గానికి రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలుపొంది గత 60 ఏళ్ల నుండి జరగని అభివృద్ధిని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో వేలాది కోట్ల నిధులను తెచ్చి మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశామన్నారు. తనను గెలిపించేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు . మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తాము ఎమ్మెల్యేగా గెలుపొందే వరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు



నిత్యం ప్రజల్లో ఉండే రవీందర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి

నవతెలంగాణ-నకిరేకల్

నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ గత ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచిన టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కు ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ కేటాయించాలని ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. మంగళవారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల , కార్యకర్తల అభీష్టం మేరకు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు. 5 సంవత్సరాల నుండి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, పేదలకు , కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న రవీందర్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలన్నారు. ఈ తీర్మాణ కాపీలను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఏఐసీసీ ప్రతినిధులకు పంపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల రఘునందన్ రెడ్డి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు బాదిని సోమయ్య, రంగు వీరయ్య, దూలం సోమయ్య, కుళ్ళు నరసింహ, చింత పున్నయ్య, సందినేని వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ఆంజనేయులు, బండ వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, మన్నె సైదులు తో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పనిసరి ఓటు హక్కును వినియోగించు కోవాలి

- కలెక్టర్ కర్ణన్
- పోలింగ్ ప్రక్రియ, ప్రత్యేక సదుపాయాలపై వయోవృద్ధులకు అవగాహన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వయోవృద్ధులు ప్రతిఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అర్‌వి. కర్ణన్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ఉద యాదిత్య భవన్ లో మంగళవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తూ, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్ ల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాముఖ్యత, విలువ ఉందని,ధనికులకు ,పేదలకు ఓటు హక్కు అందరికీ సమానమే అని తెలిపారు.జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్ లలో సోమవారం ముసాయిదా ఓటర్ జాబితా ప్రచు రించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితా లో తమ పేరు ను చెక్ చేసుకోవాలని, పేరు లేని పక్షంలో ఓటర్ గా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగానే 80ఏండ్ల పైబడిన వయోవృద్ధులు, దివ్యంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని వివరించారు. ఇంటి నుండి ఓటు వేయదల్చుకున్న వారు ఎన్నికల ప్రకటన వెలువడిన మీదట నిర్ణీత ఫారం 12 'డి' నింపి తమ అభ్యర్థనను తెలియజేస్తే, పోలింగ్ అధికారి నేతృత్వంలోని సిబ్బంది వారి ఇంటి వద్దకు వచ్చి సీక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ,స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ఓటు బ్రహ్మాస్త్రం అని,ఓటు ద్వారా ప్రజలకు సేవ చేసే మంచి వారిని అవకాశం వుంటుందన్నారు. ఓటు అమ్ముకోకుండా సక్రమంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పటిష్టత కు పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ ను శాలువాతో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి. కృష్ణ వేణి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి,తహశీల్దార్ శ్రీనివాస్,నల్గొండ నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, సీనియర్ సిటిజన్ ఫోరమ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌పై పునరాలోచించాలి

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ దేవరకొండలో అసమతి రోజురోజుకు రాజుకుంటుంది.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ పేరును ఖరారు చేయడంపై పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని దేవరకొండ నియోజకవర్గం అధికార పార్టీ అసమతి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కొంతమంది ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొంతమందిని దూరం పెడుతూ అవమానపరుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా అభిప్రాయం మేరకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే ప్రవర్తన బాగోలేదని ,టికెట్ ఇవ్వద్దని కొన్ని నెలలుగా వడిత్య దేవేందర్ భాయ్‌నాయక్ ఆధ్వర్యంలో మరో వర్గం ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు ,ఎమ్మెల్యేకు దూరంగా ఉంటూ, వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించారు.సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వద్దని ప్రచారం నిర్వహిస్తున్నారు. పలుమార్లు అవమానాలకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయనకు అహంకారం పెరిగిందన్నారు.గత ఎన్నికలలో నియోజకవర్గంలో ఆయన గెలుపు కోసం అందరం కష్టపడి పని చేశామని, కానీ కొద్దిమందికే ప్రోత్సహిస్తూ తమను దూరం పెడుతున్నారని ఆరోపించారు.పార్టీ అధిష్టానం మరోసారి సర్వే జరిపి టికెట్ ప్రకటనపై పునరాలోచన చేయాలని కోరారు .రవీంద్ర కుమార్ టికెట్ ఇస్తే నియోజకవర్గంలో ఓడిపోవడం ఖాయమన్నారు.ప్రస్తుత కౌన్సిలర్ వడ్త్యా దేవేందర్‌నాయక్‌కు టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో పార్టీని గెలిపించుకుంటామన్నారు.టికెట్ ఆశిస్తున్న వడ్త్యా దేవేందర్‌నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాలు తాను పర్యటించానని, ప్రజా అభిప్రాయం మేరకు తనకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానని దేవేందర్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనుచరులే ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది.వచ్చే ఎన్నికలలో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి, మళ్లీ అధికారం కోసం ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తున్న సీఎం కేసీఆర్ కు ఆశావాహుల దూకుడు పెరగకుండా వారిని బుజ్జగించి నచ్చచెప్పితే పార్టీకి ఇబ్బందులు తొలగిపోతాయని పలు వురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జానుయాదవ్, రైతుబంధుమండల అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య ,బిక్కు నాయక్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

- షీటీం ఇన్‌చార్జి సీఐ గోపి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని షీ టీం ఇన్‌చార్జి సీఐ గోపి అన్నారు. మంగళవారం పట్టణంలోని పానగల్ జెడ్పీహెచ్ఎస్‌లో 350 విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షీ టీమ్స్ మహిళల భద్రత రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కోసం పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎలాంటి ఆపద ఉన్నా డైల్ 100కు డైల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్ఐ విజయ లక్ష్మి, బరోసా కో ఆర్డనేటర్ నళిని, పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

జీవవైవిధ్య రచ్చబండ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో జీవవైవిధ్య రచ్చబండపై మంగళవారం గ్రామప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లా వైవిధ్య కోఆర్డినేటర్ ఆర్.శ్రవణ్‌కుమార్,సర్పంచులఫోరం మండలఅధ్యక్షుడు నేనావత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ అంతరించిపోతున్న సూక్ష్మజీవులు,కీటకాలు, అడవులు చెట్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.వేదాల ప్రకారం 84 లక్షల జీవరాశులు ఉంటే దాదాపు మూడు రెట్లు అంతరించిపోయాయన్నారు.ప్రపంచంలో ఉన్న అతి పెద్ద జీవవైవిధ్య దేశాలలో భారతదేశం జీవవైవిధ్య సంపద ఉన్న దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ నేనావత్ శ్రీనునాయక్, పంచాయతీ కార్యదర్శి కీర్తి ,వార్డు సభ్యులు లక్ష్మీ,గోరి,గ్రామస్తులు గుండ్యా చోక్లా, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం 16 ఏండ్లుగా కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని మంగళవారం మర్రిగూడ మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మండలానికి చెందిన పలువురు సెకండ్ ఏఎన్ఎంలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ఏఎన్ఎం లక్ష్మీ, సునీత, సరిత, ఫైమేన్,అరుణ,జ్యోతి, మేరి పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో వర్షిత హాస్పిటల్స్ సహకారంతో ఉచిత షుగర్, బీపీ వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ కోరారు.మంగళవారం వైద్యశిబిరాన్ని లయన్ డాక్టర్ జాడి రాజు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్ క్యాంపు చైర్మెన్, వర్షిత హాస్పిటల్ ఎండి రాంబాబుతో కలిసి కర్నాటి రమేష్ మాట్లాడారు.ఉచిత వైద్య శిబిరం ఈనెల 30 వరకు వర్షిత హాస్పిటల్ నందు నిర్వహిస్తారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు శిబిరాన్ని సందర్శించి, ఉచిత పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎం.నాయుడు, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎనగండ్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అప్రశాంతంగా చివరి మజిలీ

నవతెలంగాణ-త్రిపురారం

వ్యక్తి చివరి మజిలీ కూడా ప్రశాంతంగా జరిగే పరిస్థితి లేదు. ఈ ఘటననల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామపంచయతీ పరిధిలోని. కోమటిగూడెంలో చోటు చేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే కోమటిగూడెంకు చెందిన హనుమంతు నారాయణ(60) అనారోగ్యం తో నేడు మృతి చెందడంతో బంధువులు అతని మృతదేహాన్ని ఖననం చేయడం కోసం ఏర్పాట్లు చేయడంతో 30 ఏండ్లుగా గ్రామంలో సర్వే నంబర్ 275లో ఉన్న ప్రభుత్వ భూమిలో చేస్తూ వచ్చే వారు.అయితే దాన్ని దుగ్గేపల్లికి చెందిన పరిక శ్రీను అనే వ్యక్తి అక్కడ కొంత భూమి కొనుగోలు చేసి దాని చుట్టుపక్కల ఉన్న శ్మశానవాటిక స్థలం కూడా కబ్జా చేసి గత తహసీల్దార్ అండ దండలతో సాగు చేస్తూ నేడు ఆ మృత దేహాన్ని ఖననం చేయకుండా అడ్డుపడ్డారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వివాదం లేకుండా చేయడంతో. మృతుని బంధువులు త్రిపురారం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.మృత దేహాన్ని అక్కడే ఖననం చేయాలని కాసేపు ఆందోళన చేయడంతో రెవెన్యూ అధికారులు అక్కడికి వచ్చి మృత దేహానికి దహన సంస్కారాలు చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని బంధువులను కోరడంతో వివాదం సద్దుమణిగింది.ఈ సంఘటనలో త్రిపురారం ఏఎస్సై రామయ్య,రెవెన్యూ ఆర్ఐ ఝాన్సీ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇప్పటికైనా తమ గ్రామానికి శ్మశావాటికను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కంపాసాగర్‌లో ఏర్పాటు చేసిన వై కుంఠధామం కోమటి గూడెంకు చాలా దూరం కావడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



పెద్దవూర తహసీల్దార్‌గా సరోజ

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర తహసీల్దార్‌గా సాంబల సరోజ సోమవారం బాధ్యతలను చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సైదులుగౌడ్ నేరేడుచర్ల మండలానికి వెళ్లారు.ఈయన స్థానంలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా సరోజ పెద్దవూరకు తహసీల్దార్‌గా వచ్చారు. ఇంతకు ముందు ఈమె హైదరా బాద్‌లోని డిప్యూటీ తహసీ ల్దార్‌గా, భూ సేకరణ సర్వే విభాగంలో పని చేశారు.ఈ సందర్భంగా మాటా ్లడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమపథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధిలో నడిపిస్తానన్నారు.వివాదాలు లేకుండా రెవెన్యూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రంగారెడ్డి, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, సాలయ్య, రాజశేఖర్,శ్రీను సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భాస్కర్‌రావుకు టికెట్ రావడం పట్ల సంబురాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు పోటీచేసే అవకాశం కల్పించడం పట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో సంబురాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్,మాజీ కౌన్సిలర్లు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అంజన్‌రాజు, నాయకులు చిన్న మల్లయ్యయాదవ్, కొండల్‌గౌడ్,దుర్గాచారి, కొత్తశ్రీనివాస్, అజ్గర్, శంకర్‌గౌడ్, ఉపేంద్ర, మొండికత్తి లింగయ్య, చిన్ననర్సింహ, స్వామి, మహేష్, మహిళ నాయకులు ధనమ్మ, పద్మరజని పాల్గొన్నారు.



పీఆర్సీ కమిటీ నియమించి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి


- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నదని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం తెలిపారు. మంగళవారం శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్లు, బదిలీలు, నియామకాల ద్వారా పూర్తి చేయాలని , పండిట్- పీఈటీ అప్‌గ్రేడేషన్ లో నెలకొన్న అవాంతరాలను తొలగించి సత్వరమే పండిట్, పీఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి , జిల్లా బాధ్యులు రాగి రాకేష్ , పుట్ట రాములు ,శాలిగౌరారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి రఫీ , అల్లం శంకర్ కార్యకర్తలు కే రవికుమార్ , లింగారెడ్డి, రాములు , యాదగిరి, శ్రీనివాసచారి , చక్రపాణి, సైదులు, శ్రీహరి ,నరేందర్, శ్రీనివాసా చారి పాల్గొన్నారు.

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా దామోదర్‌రావు


నవతెలంగాణ-చండూరు



మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి గా కే.దామోదర్ రావు చండూరు తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికార బాధ్యతలు మంగళవారం చేపట్టారు. ఆ తర్వాత మొదటి సారి పొలిటికల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు 26,27 ఆగస్టు(శని ,ఆదివారాలు) 2,3 సెప్టెంబర్ (శని,ఆదివారాలు) రోజులల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించనున్నట్టు తెలిపారు. అదే రోజు స్థానిక బి ఎల్ వో లు పోలింగ్ స్టేషన్ లో అందుబాటులో ఉంటారన్నారు. వారి వద్ద నూతన ఓటు నమోదు,తొలగింపు, సవరణలు సేవలు ఆదరించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, ఎన్నికల ఉప తహశీల్దార్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్,సీనియర్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మునుగోడు



నూతనంగా వచ్చిన తహసీల్దార్ నరేందర్‌ను మంగళవారం బీసీ సంఘం నాయకులు తహసీల్దార్ కార్యా లయంలో శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ , ఎస్ సెల్ జిల్లా నాయకులు బొల్లురి రవి, కె శ్రీను పాల్గొన్నారు .

సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో చిరంజీవి అభిమాన సంఘం మండల ఉపాధ్యక్షులు గోలి హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం చిరు అభిమానులతో కలిసి ప్రైమరీ స్కూల్ పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్స్, పలకలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు కొండ సైదులుగౌడ్, చిరంజీవి ప్రజా సేవా సమితి మండల గౌరవ అధ్యక్షులు తోడేటి వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు మల్లం రమేష్, దాబాజీ, జాన్‌పాషా, గోలి మదర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్‌లను అరికట్టాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలలో 24 గంటల మద్యం అందుబాటులో ఉంటుందని, బెల్ట్ షాపులను అరికట్టాలని మంగళవారం హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐకి బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో యువత మద్యానికి బానిసై నేరాలకు పాల్పడు తున్నారన్నారు.తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమీది నర్సింహాగౌడ్, సుబ్బుగౌడ్, మంద రవి, జిలకర రామస్వామి పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం పోలీసు వారి ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరి సుందరయ్య కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్సై ప్రసాద్ ఆదేశానుసారం విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు, ఆనందభాస్కర్, పోలీస్ కానిస్టేబుల్ హరిబాబు, హోంగార్డులు శ్రీను రమేష్ పాఠశాల ఉపాధ్యాయినిలు కవిత, కళావతి,శిరీష, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

యువ చైతన్య యూత్ అధ్యక్షుడుగా దిలీప్‌కుమార్

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని గుమ్మడవెల్లిలో యువచైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా వెంపటి దిలీప్ కుమార్,ఉపాధ్యక్షులుగా గడ్డం సతీష్,ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల రాజు,కోశాధికారిగా గడ్డం జగదీష్,కార్యదర్శిగా వెంపటి రాము,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తడకమళ్ళ శశికాంత్, సలహాదారులుగా ఎడెల్లి మురళి, జనరల్ కార్యదర్శిగా గడ్డం ప్రశాంత్,జాయింట్ సెక్రెటరీగా కొండగడుపుల నవీన్‌లతో పాటు కొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వెంపటి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ మా యువకులు,గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి, సమాజ సేవకు కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-మోతె

బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు, నామవరం, సిరికొండ, రావిపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌పాఠశాలల 10వ, 9వ తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీవీఆర్.ఫౌండేషన్ అధ్యక్షులు బుర్ర సుధారాణి, పుల్లారెడ్డి, గోవిందరెడ్డి, కోదాడ గ్రంథాలయ చైర్మెన్ రహీం, మండలఅధ్యక్షులు శీలం సైదులుఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కాంపాటివెంకన్న, సిరికొండ పీఏసీఎస్ చైర్మెన్ కొండపల్లి వెంకటరెడ్డి,సర్పంచ్ నూకల సావిత్రమ్మ ,ఎంపీటీసీలు మద్ది మధుసూదన్‌రెడ్డి, పగడాల విద్యావతివెంకట్‌రెడ్డి, సంజీ వరెడ్డి, సర్పంచులు తండుయాదమ్మ మల్సూరు, మెట్టుఅలివేల నారా యణరెడ్డి,కోటేశ్ పాల్గొన్నారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి సాగర్ ఆయకట్టు కింద వేసిన ఎండిపోతున్న వరి నాట్లను గ్రామాలలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐమండల కార్యదర్శి నాగాడి చినరాములు అన్నారు మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు కింద బోర్ల బావుల ద్వారా వారి సేద్యం చేసిన రైతుల వరి నాట్లు ఎండిపోయే దశకు చేరుతున్నందున మండలంలోని 17 గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడే సమస్య ఉన్నందున ప్రభుత్వ అధికారులకు ,ప్రజాప్రతినిధులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తక్షణమే సాగర నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు,బత్తిని వెంకటయ్య, పిల్లి వీరమల్లు ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-అర్వపల్లి



మరోమారు బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరికిశోర్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మంగళవారం హైదరా బాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట మండల నాయకులు బైరబోయిన రామ లింగయ్య, కనుకు శ్రీను, కాపా వెంకటేశ్వర్‌రావు,పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్,జీడి ఉపేందర్, సొనబోయిన వెంకన్న ఉన్నారు.

పాట ఉన్నంతవరకు ప్రజల హృదయాలలో గద్దర్ ఉంటారు

• ప్రొఫెసర్ ఖాశీం

నవతెలంగాణ-సూర్యాపేట





ప్రజల ఉన్నంతకాలం హృదయాలలో గద్దర్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ప్రొఫెసర్ ఖాశీం అన్నారు.మంగళవారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో ప్రజా యుద్ధనౌకగద్దర్, లౌకిక ప్రజాస్వామిక వాది జహీర్‌అలీఖాన్ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పాటే ప్రాణంగా చివరి వరకు నిలిచిన ఏకైక కళాకారుడు గద్దర్ అన్నారు.తన ఆటాపాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలో గద్దర్‌ను మించిన కళాకారులు మరొకరు లేరన్నారు.తన జీవితాంతం తాడిత పీడిత పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేశారన్నారు.ఎన్ని నిర్బంధాలు ఎదురైనా తాను నమ్మిన హాస్యం సాధన కోసం పని చేశారని గుర్తు చేశారు. శరీరంలో తూటా ఉన్నప్పటికీ ఏ మాత్రం భయపడకుండా పోరాటాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కళాకారుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి, అరుణోదయ, బహురూపల కళామండలి కళాకారుల ఆటా పాట పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గద్దర్, జహీర్‌అలీఖాన్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గద్దర్, జహీర్‌అలీఖాన్ స్మారక కమిటీ అధ్యక్షులు నారబోయిన వెంకటయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో సీపీఐ జిల్లా నాయకులు ఖమ్మం పాటి రాము, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, జిల్లా అధ్యక్షులు మాండ్ర మల్లయ్య యాదవ్, ప్రజా పంథ జిల్లా కార్యదర్శి కొత్తపల్లిశివకుమార్, సీపీఐఎంఎల్ రామచంద్రన్ వర్గం రాష్ట్ర నాయకులు బుద్ధ సత్యనారాయణ, సీపీఐఎంఎల్ ప్రసాద్ వర్గం జిల్లా కార్యదర్శి బోడ భానుప్రసాద్, బహుజన కమ్యూనిస్టు జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య,పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు దాసరి రాములు, రేపాక లింగయ్య,ం ముప్పాని కృష్ణారెడ్డి, తీగలజనార్దన్, ఆవుల నాగరాజు,కరీం, మాధవరెడ్డి, గుండాల సందీప్,పోలెబోయిన కిరణ్, కోటయ్య ఎర్రమళ్ల రాములు, సోమశేఖర్, తంగుళ్ళ జనార్దన్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ సినిమాను విద్యార్థులు వీక్షించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో మహాత్మా గాంధీ సినిమా ఉచితంగా విద్యార్థులు వీక్షించే విదంగా విద్యా శాఖ అధికారులు ప్రత్యేక కృషి చేయాలనికలెక్టర్ యస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహనీయుల స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర పై విద్యార్థులకు అవగాహన ఉండేందుకు ప్రభుత్వం జిల్లాలో మహాత్మా గాంధీ సినిమా విద్యార్థులు వీక్షించేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. తొమ్మిదవ రోజు జిల్లాలోని సూర్యాపేట అలంకార్ లో 150 మంది విద్యార్థులు, సూర్యాపేట నవ్య లో 330 మంది, సూర్యాపేట తేజ లో 275 మంది, కోదాడ శ్రీనివాస లో 350, కోదాడ సాయి కృష్ణ లో 250 మంది,కోదాడ రంగా లో 210 మంది,నేరేడుచర్ల వెంకటరామలో 250 మంది,తిరుమలగిరి మల్లీశ్వరి లో 350 మంది విద్యార్థులు మొత్తం 2165 మంది వీక్షించారని తెలిపారు. జిల్లాలో 14వ తేదీ నుండి 24 వరకు ఉచితంగా సినిమా ప్రదర్శించ బడునని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అలాగే సాధారణ ప్రజలు కూడా వీక్షించ వచ్చునని ప్రతి రోజు వీక్షించిన విద్యార్థుల వివరాలు తప్పక అందించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఈ సందర్భంగా సూచించారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సినిమా ప్రదర్శన కల్పించిందని తెలిపారు.

ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో అద్దె భవనంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని గడిచిన 40 సంవత్సరాలు నుండి అద్దె భవనంలోనే హాస్టల్ నడిపిస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి హాస్టల్ కు స్థలం కేటాయించి భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, గడిచిన మూడు నెలల నుండి ప్రతి విద్యార్థికి ఇచ్చే సోప్ బిల్లులు 200 రూపాయలు ఇవ్వడం లేదన్నారు.ఈ సంవత్సరం విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు గుర్రం ఏసు, నాయకులు కోదాటి సైదులు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో త్రివేణి డిగ్రీ విజయభేరి

• విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మెన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



మహాత్మాగాంధీ యూనివర్సిటీ సోమవారం ప్రకటించిన నాల్గో, ఆరో సెమిస్టర్ డిగ్రీ రెగ్యులర్ ఫలితాలలో పట్టణానికి చెందిన త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.కళాశాలకు చెందిన సాంబారు హారిక, దొంగరి సస్మిత, వీరంరెడ్డి సాయి చందన 10/10 ఎస్ జి పి ఏ సాధించారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనివర్సిటీ స్థాయిలో సెమిస్టర్ ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు10/10 ఎస్ జి పి ఎ సాధిస్తున్నారు. ఈ సంవత్సరం సెమిస్టర్ ఫలితాలలో10 ఎస్ జి పి ఎ ముగ్గురు విద్యార్థులతో పాటు 30 మందికి పైగా విద్యార్థులు 9 గ్రేడ్ సాధించినట్లుగా తెలిపారు. కళాశాలలో అంకితభావం గల అధ్యాపకుల ద్వారా విద్యను అందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులను ముందంజలో ఉంచేందుకు కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులను ప్రిపేర్ చేయించడం, వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం జరుగుతుందని, విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త కోర్సులు కళాశాలలో ప్రవేశపెడుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె శివశంకర్, పొనుగోటి సైదులు, లక్ష్మయ్య, సాజిద్, కాశయ్య, తాటికొండ శ్రీనివాస్, వెంకట్, అరుణ, త్రివేణి, రంగారావు, శ్రీనివాస్, గోవర్ధన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు టికెట్ ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-చింతలపాలెం

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుండి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జల్లేపల్లి వెంకటేశ్వర్లును ప్రకటించడం పట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నాగుల్‌మీరా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి సుతార శ్రీనివాసరావు, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు మార్తాల నాగిరెడ్డి, హుజూర్‌నగర్ మండలఅధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నేరేడుచర్ల టౌన్ అధ్యక్షులు ఉపేందర్, మఠంపల్లి మండల అధ్యక్షులు కొండల్ పాల్గొన్నారు.

మిడ్డేమీల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

10 నెలలుగా మిడ్డేమీల్ కార్మికులకు బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం అధికారులు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని,వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఎంఏఎం, గండూరి జానకమ్మ, నెంబర్-2 స్కూళ్లలో ఆయన కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు.కొత్తగా జావా చేయాలని, ఎక్స్‌ట్రా గుడ్డు పెట్టాలని, గుగ్గిళ్ళు వండి పెట్టాలని ఇలా రకరకాలుగా అక్కడ ఉన్న ఉపాధ్యాయులు అధికారులు వారిని ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు కార్మికులు వడ్డీలకు తెచ్చి వంటలు చేసి పెడుతున్నారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన వారి బాధలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రస్తుత సమాజంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులతో మెజార్టీ వర్గానికి న్యాయం జరగాలంటే బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంలో చోటు లభించాలన్న అది బహుజన సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమని ఓయూ విద్యార్థి ఉద్యమ నేత మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో లకిడికపూల్‌లోని పార్టీ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరి మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని తెలిపారు.దండోరా ఉద్యమం ద్వారా ప్రభావితుడైన పాల్వాయి నగేష్ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా పలు ఉద్యమాలు చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలిచ్చిన ఏకైక సీఎం

నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వ భూములు అమ్మి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రమేనని బీజేపీ పాండిచ్చేరి ఎమ్మెల్యే ఆర్బీ. అశోక్‌బాబు ఆరోపించారు.మంగళవారం మండలంలోని చందుపట్ల గ్రామంలోని పీఎస్ఆర్‌గార్డెన్స్‌లో మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ మండలకార్యవర్గసమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శ్రీనివాస్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు జంపాలవెంకన్న, బిట్టు నాగరాజు, జిల్లా నాయకులు రాచకొండ రామకృష్ణ, కొణతం అప్పిరెడ్డి, పఠాన్‌పాషా, మాధవరం అనిల్‌రావు, బానోతు చిట్టిబాబు, అంజయ్య, మర్రి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరులను చట్టసభల్లోకి పంపాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కుమ్మరి కులస్తులను బీసీబీ రిజర్వేషన్ నుంచి తొలగించి బీసీ ఏ రిజర్వేషన్‌కు మార్చి చట్టసభల్లోకి పంపాలని కాంగ్రెస్ సోషల్ మీడియామండల కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇప్పటివరకు కుమ్మరి కులం నుండి ఒక్కర్ని కూడా చట్టసభలకు పంపలేదన్నారు.వారి బాధలు చెప్పుకునే అవకాశం కల్పించలేదన్నారు.

దుస్తుల రక్షణపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలోని గ్రామస్తులకు దుస్తుల రక్షణపై గడ్డిపల్లి కేవీకేలో శిక్షణ పొందుతున్న సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినులు మంగళవారం అవగాహన కల్పించారు. రైతులు పొలాల్లో రసాయన ఎరువులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వివిధ రకాల మరకలను తొలగించే పద్ధతులను స్వయంగా చూపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దీపిక, దివ్య వైష్ణవి, శ్వేత, మనొగ్న, పుష్ప, శివాని, భాగ్యశ్రీ, శర్వాణి,గ్రామస్తులు ఆర్తి శ్రీనివాస్, సూర్యనారాయణ, ఆర్తి రవీందర్, పతిపాక లింగయ్య, సుజాత, విజయలక్ష్మి, సరిత, పద్మ, భారతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే శరణ్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కార్మికులు తమ హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే శరణ్యమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో సైకిల్ షాప్ వర్కర్స్ సీఐటీయూ అనుబంధ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరెండేండ్లకోసారి ఒకసారి సైకిల్ షాప్ యజమానులతో వర్కర్స్ జాయింట్ చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవడం జరుగు తుందన్నారు .పెరిగిన ధరలకు అనుగుణంగా ఏడాది కూడా యజమానులతో చర్చలు జరిపి వేతనాల పెంపుకు ఒప్పందం చేసుకున్నామని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు శీలం రాంబాబు, ములకలపల్లి వెంకటనారాయణ, బంటు మస్తాన్ ,నాగవెల్లి రవి, గోకంపోయినవెంకటేశ్వర్లు, గుంటి రాము, పులిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-నూతనకల్

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని వెంకెపెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన దూదిగాం రవి(30) సరదాగా అదే గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో మృతి చెందాడు.చేతికందిన కొడుకు ఆకస్మాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధించడాన్ని పలువురి కంటతడి పెట్టించింది.

అసెంబ్లీలో అడుగు పెట్టే అవకాశమిచ్చినందుకు రుణపడి ఉంటా

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ లో అడుగు పెట్టే అవకాశం ఇచ్చినందుకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మీ ఆశీస్సులు కలకాలం ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించి గులాబీ జెండాను ఎగరేస్తానన్నారు.అధిష్టానం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉంటాననన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, ఫ్యాన్లు, స్టేషనరీ వస్తువులు అందజేత

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలోని దొండపాడు అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, ఫ్యాన్లు, స్టేషనరీ వస్తువులు, ఆశాలకు ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు, బ్లడ్‌టెస్ట్ మీటర్లను ఆ గ్రామసర్పంచ్ అన్నపురెడ్డి పద్మావతివెంకటరంగారెడ్డి బహూకరించారు.ఈ కార్యక్రమంలో దాత కొండా ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ తోట సంధ్యారాణి, గ్రంథాలయ అధ్యక్షులు నెమలిపురి శ్రీనివాస్‌రెడ్డి, గోపిరెడ్డి పుల్లారెడ్డి, వేల్పులఅనిమిరెడ్డి, దనపాటిరాధారెడ్డి, షేక్ అబ్బాస్, గంగదాస్, తిరుమల్‌రెడ్డి, మారుడి లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీట్ల కేటాయింపులో బీసీలను దగా చేస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-నేరేడుచర్ల

జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చి కేసీఆర్ బీసీలను దగా చేశారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.మంగళవారం ఆయన నేరేడుచర్లలో బీసీ ముఖ్య ప్రతినిధులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు.జనాభాలో ఒక్క శాతం కూడా లేని వెలమలకు 11 స్థానాల్లో టికెట్లు కేటాయించారని, పది శాతం కూడా లేని అగ్రవర్ణాల వారికి 50 సీట్లు కేటాయించారని, 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 20 శాతం సీట్లు మాత్రమే కేటాయించి అవమానించారన్నారు.బీఆర్ఎస్ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు యల్లబోయిన సింహాద్రి, బెల్లంకొండ గోవింద్‌గౌడ్, చిలకరాజు శ్రీను, తమ్మిశెట్టి రాజేష్,ఎస్‌కె.మదార్ పాల్గొన్నారు.

గాదరి హ్యాట్రిక్ సాధించడం ఖాయం

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తి నియోజకవర్గం నుండి మూడవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు .మంగళవారం ఆయన మున్సిపల్ కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారురానున్న ఎన్నికల్లో గాదరిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-పాలకవీడు



సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు వెంటనే విడుదల చేసి పంటలు, రైతులను కాపాడాలని ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు. మంగళవారం ఆయన తహసీల్దార్ వాలే శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సాగర్ ఎడమ కాల్వ కింద రైతులు అప్పులు చేసి బోర్లు, ,బావులు, మోటార్ల కింద లక్షలాది ఎకరాలు సాగు చేశామన్నారు.ప్రస్తుతం పంటలు ఎండిపోతు న్నాయన్నారు.



మంత్రి జగదీశ్ రెడ్డిని కలిసిన పైళ్ల

నవతెలంగాణ - భువనగిరి

బీఆర్ఎస్ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి తనను భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్‌క్వార్టర్స్‌లో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. పూల మొక్కను అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి, కేటీఆర్ కి, మంత్రి జగదీష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - భువనగిరి

2023-24 విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని వివిధ ప్రయివేటు ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి. విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కు గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో నేటి నుండి డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులంల అభివృద్ధి అధికారి ఎం. జయపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ , రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

- ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి
- యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లను వికలాంగులకు కేటాయించాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో మంగళవారం షాది ఖానా వైఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో జాతీయ వికలాంగుల హక్కుల సాధన కోసం సదస్సు జిల్లా అధ్యక్షులు సురూపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు వికలాంగులకు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలు వికలాంగులకు అందరికీ అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అందరు వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత కరెంటును ఇవ్వాలని, నిరుద్యోగ వికలాంగులకు 5లక్షలతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు . వికలాంగులందరికీ ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత జిల్లా ఉపాధ్యక్షురాలు మధిర పద్మ, జిల్లా నాయకులు నాగయ్య, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఇక్బాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూపాంటి పౌల్ , ఆలేరు మాజీ సర్పంచ్ మాధవరం మోహనరావు,యేలుగల. కుమారస్వామి, దాసి. సంతోష్, గణేష్ ,జ్యోతి, అండాలు, విజయ,గనగని. మల్లేష్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, చెన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




పస్తుల్లో మిషన్ భగీరథ కార్మికులు

- పీఎఫ్ ఈఎస్ఐ బీమా వంటి సౌకర్యాలు కరువు
- కష్టానికి తగ్గ ఫలితం లేదు
- 23న కలెక్టర్ ఆఫీస్ ఎదుట సమ్మె

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ప్రజల దాహార్తి తీర్చేందుకు రాత్రింబవలు కష్టపడి పని చేస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. చాలీచాలని జీతంతో కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉన్నది. వీటితోపాటు వారికి దక్కాల్సిన పీఎఫ్ ఈఎస్ఐ భీమ సౌకర్యాలు వారికి అందలేకపోతున్నాయి. 10:00 పని పని చేపిస్తూ పండుగ రోజులలో కూడా పని చేపిస్తున్నారు ఏజెన్సీలు ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నాయి .కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని ఈ నెల 23 నుంచి కలెక్టర్ ఆఫీస్ ఎదుట సమ్మె నిర్వహించనున్నారు.



ఇంటింటికి రక్షిత మంచినీటి సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలు రైతు వేదికలు స్మశాన వాటిక లకు కూడా నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుండి పైపులైన్ల ద్వారా ఓవెచ్ఆర్ ఎస్ ట్యాంకులకు అక్కడి నుండి నల్లాలకు నీటి సరఫరా చేస్తున్నారు నీటి శుద్ధి కేంద్రాల నుండి నల్లాలకు సరఫరా అయ్యే వరకు కార్మికులదే బాధ్యత. ఆలేరు మండలంలో మిషన్ భగీరథ ట్యాంకు ఒక లక్ష 20 మిల్లీలీటర్ల ట్యాంకు అదేవిధంగా గొలనుకొండ గ్రామ సమీపంలో ఒక లక్ష 20 మిల్లీలీటర్ల ట్యాంక్ ఏర్పాటు చేశారు. అక్కడ పని చేయడానికి ఏజెన్సీల ద్వారా 9 మంది నియమించారు. వారికి ఒక్కొక్కరికి పదివేల నుండి 11 వేల వరకు నెలకు జీతం వస్తుంది మిషన్ భగీరథ లో పని చేయాలంటే సూపర్వైజర్లు, పంపు ఆపరేటర్లు ,పిట్టర్లు, వాల్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు ,వాచ్‌మెన్లు, పంబర్లుగా పనిచేస్తున్నారు. వీరు 2015 నుంచి ఎల్ అండ్ టి సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు. కార్మికుల శ్రమ ఫలితంగా మిషన్ భగీరథ దేశంలోనే గుర్తింపు వచ్చింది .ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు 26వేల రూపాయలు నెలకు వేతనం ఇవ్వాలని పలుసార్లు విన్నవించినా ఫలితం లేదు పండుగ రోజు కూడా పనికి రాకుంటే జీవితంలో కోత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

రాజబోయిన సంతోష్ కుమార్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న మాకు శ్రమకు తగ్గ వేతనం అందడం లేదు.జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి



పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

సీఐటీయూ మండల కన్వీనర్ రమేష్

మండలంలో మిషన్ భగీరథ కార్మికులు పనిచేయాలంటే ఏజెన్సీలు లేకుండా ప్రభుత్వమే నిర్వహించాలి.ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలి. కనీస వేతనంరూ.26 వేలు చెల్లించాలి. కార్మికుల సమస్యలు పరిష్కరించే లేని పక్షంలో సిఐటియు ముందుండి పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

- 100 శాతం పోలింగ్ కు అందరూ సహకరించాలి
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగివుండాలని, బాధ్యతగా ఓటు వేయాలని, వంద శాతం పోలింగ్ కు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టరు అధ్యక్షతన సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు అవగాహన, ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాలు జిల్లాలో చేపట్టడం జరిగిందన్నారు. గత శుక్రవారం భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి 5 కెరన్ నిర్వహించామన్నారు. సోమవారం ముసాయిదా ఓటరు జాబితా వెలువరించామన్నారు. అక్టోబరు 19 వరకు ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఓటు నమోదు కోసం, మార్పుల కోసం ఫారమ్ 6, 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ వెళ్లి ఓటు వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైటెర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య, జిల్లా సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అధ్యక్షులు శంకరరెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాలేశ్వర్ లు మాట్లాడారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ మంచి కంటి వెంకటేశం, శెట్టి బాలయ్య, మల్లేశం, నర్సింహారావు, శంకర్ రెడ్డి, సత్యనారాయణ, కిష్టయ్య లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహశీల్దారు అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు టికెట్‌కు ఉపేందర్‌రెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు అసెంబ్లీ స్థానం నుండి తనకు కాంగ్రెస్ టికెట్టు కేటాయించాలని కోరుతూ మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో దరఖాస్తులు సమర్పించారు. తదుపరి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బోనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమకు అండగా ఉన్నారని అందుకు తప్పక టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నీల వెంకటస్వామి, ఇందూరు యాదిరెడ్డి ,రామకృష్ణారెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,నాగరాజు రెడ్డి ,అజయ్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - భువనగిరి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన 4 వ సెమిస్టర్ , 6 వ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక శ్రీ నవభారత్ డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థులు టాప్ 1 లో నిలిచి తమ సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ తెలిపారు. యూనివర్సిటీ ప్రకటించిన ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 10 జీపీఏతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించారు అని తెలియజేశారు. సామ అశ్విని(బిఎస్సి బి జెడ్) , సి . బుగ్గ సింధుజ (బీఎస్సీ ఎంఎస్సీ),ఊదరి లక్ష్మయ్య బీకాం లలో 10/10 మార్కులు సాధించినట్లు తెలిపారు. 9. 84 మార్కులు వడ్డేపల్లి కావ్య సంద్ర శ్రావణి వాకిటి కావ్య భూపతి స్రవంతులు సాధించగా 9.5 జిపిఏ 31 మంది 9.0 పైగా 98 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రభాకర్ గౌడ్ అధ్యాపక బృందం జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ బి సుకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ -భువనగిరిరూరల్

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత, జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ: యుజవాకె, ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పెట్రోల్ బంక్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 5 నుంచి 10 వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల సంరక్షణ-ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై 6 రోజులు ,14 మండలాలు ,410 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. సమరభేరి సైకిల్ యాత్ర లో వచ్చిన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన గురుకులాలకు నూతన భవనాలు లేక ఒకే క్యాంపస్ లో వందలాది మంది విద్యార్థులు ఉండడంతో తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటూ అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. భువనగిరి చౌటుప్పల్ ,మోత్కూర్ ,లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రమైనప్పటికీ డిగ్రీ కళాశాల పిజి కళాశాల లేదని వారు అన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్, జిల్లా సహాయ కార్యదర్శిలు చింతల శివ, కాసుల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్, మేకల జలంధర్, వేముల పవన్, కంబాలపల్లి సాయి, బుగ్గ ఉదయ్ కిరణ్, పరమేశ్వర్, పుట్టల ఉదయ్, ఎస్ఎఫ్ఐ నాయకురాలు వసంత, లక్ష్మి, సౌందర్య, అఖిల, నాగారం శివ రాయమోజి రమణ, ఎం డి నేహాల్, వంశీ కార్తీక్ అఖిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సుమారు 50 మంది భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మచ్చ కాశీనాథ్,ఉడుత నరేష్, ఏశాల రాజు, రాసాల వెములేష్, అన్నంపట్ల యాదగిరి, బోధాసు రమేష్, రాసాల కొమురయ్య,పాముల యాదయ్య,దూసరి విజయ్ లు ఉన్నారు.రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శిలు జనగాం పాండు, ఓం ప్రకాశ్, యువనాయకులు జడల యాశీల్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య సర్పంచ్ కస్తూరి మంజుల-శ్రీశైలం,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మహిళ మండలి అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ,కార్యదర్శి మర్రి వెంకటేష్,చెరువు చైర్మన్ ఉడుత శ్రీశైలం,రాసాల శ్రీశైలం,మాజీ సర్పంచ్ మచ్చ కృష్ణ, దూసరి కృష్ణ, పులి లక్ష్మినర్సయ్య, మచ్చ బిక్షపతి, మచ్చ వెంకట్ నర్సు,యూత్ అధ్యక్షులు సామల వినయ్ కుమార్,కార్యదర్శి ఉడుత నవీన్ కుమార్,ఉడుత వెంకటేష్,ఉడుత రాజయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు, కప్రయపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంగళవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిసమక్షంలో చేరినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిస్తాం అని ప్రతిజ్ఞ చేశారు.

మండలాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గోపిరెడ్డి వీరారెడ్డి

నవతెలంగాణ -తుర్కపల్లి



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయనను ప్రజా ప్రతినిధులు మండల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ,పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో మానే ఉమాదేవి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతీరామ్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు పీన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గిద్దే కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సమావేశానికి కనీసం 20 మంది ప్రజా ప్రతినిధులు కూడా హాజరు కాలేదు. ఈ సమావేశంలో ఎంపీడీవో సరిత, వైస్ ఎంపీపీ శోభా చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ్మా ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

23న చంద్రయాన్-3 మిషన్ సాఫ్ట్ ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం చూడాలి

- డీఈఓ నారాయణరెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బారత ప్రభుత్వం, ఇస్రో సంయుక్తంగా నిర్వహిస్తున్న చంద్రయాన్-3 మిషన్, చంద్రునిపై జరిగే సాఫ్ట్ ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని టి-సాట్ నెట్వర్క్, ఖగోళ శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం తో సాయంత్రం 5: 30 గంటల నుండి ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి కె నారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని సమస్త యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రయాన్-3 మిషన్ చంద్రునిపై జరిగే సాఫ్ట్ ల్యాండింగ్ ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని టి- సాట్ విద్య ,నిపుణ ఛానెల్ లో చూడటానికి తగు ఏర్పాట్లు చేసి, విద్యార్థులు అందరూ ఈ నెల 23న సాయంత్రం 5 : 30 నుండి 6: 30 గంటల వరకు చూసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మరింత సమాచారం కొరకు జిల్లా సైన్స్ అధికారి చింతమళ్ళ భరణి కుమార్ నంబరు 9000989726 ను సంప్రదించాలని తెలిపారు.



సమయ పాలన పాటించని కొండగడప పాఠశాల టీచర్లు

- టీచర్లు చదువు చెప్పకుండా ఫోన్లు మాట్లాడుతున్నారని గ్రామస్తుల ఆరోపణ
- పాఠశాలను సందర్శించి విచారణ జరిపిన డీఈవో

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్లు సమయ పాలన పాటించడం లేదని, పాఠశాల సమయం ముగియక ముందే వెళ్లిపోతున్నారన్న గ్రామస్తుల చేసిన ఫిర్యాదుపై మంగళవారం యాదాద్రి డీఈవో కె.నారాయణరెడ్డి సందర్శించి విచారణ జరిపారు. పాఠశాలలో ఉన్న 8 మంది టీచర్లు సమయ పాలన పాటించడం లేదని, హెచ్ఎం యాదగిరితో పాటు టీచర్లు పాఠశాల సమయం ముగియక ముందే టీచర్లు వెళ్లిపోతున్నారని, పిల్లలకు చదువు చెప్పకుండా ఫోన్లు ఎక్కువగా మాట్లాడుతున్నారని, పిల్లల క్రమశిక్షణ దెబ్బతింటుందని, పాఠశాలలో జంగాలు, ఎస్సీ విద్యార్థులే ఎక్కువగా చదువుతుండటంతో వారికి నాణ్యమైన విద్యాబోధన చేయడం లేదని గ్రామస్తులు తొంట తిరుపయ్య, ఎర్రబెల్లి నాగేశ్వర్, ఎర్రబెల్లి కిరణ్, తొంట నరేష్, ఎర్రబెల్లి నవీన్, చిలుక రాములు, బోడ భాస్కర్ తదితరులు ఆరోపించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా పెట్టడం లేదని, మధ్యాహ్న భోజనంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువ హాజరు వేస్తున్నారని ఆరోపించారు. డీఈవో నారాయణ రెడ్డి పాఠశాల టీచర్లు, విద్యార్థుల అటెండెన్స్ రికార్డులు పరిశీలించారు. హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై పూర్తి విచారణ చేస్తామని డీఈవో గ్రామస్తులకు తెలిపారు. డీఈవో విచారణకు వచ్చే ముందు తమకు సమాచారం ఇవ్వలేదని, టీచర్లపై చర్యలు తీసుకోని పక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తొంట తిరుపయ్యతో పాటు పలువురు తెలిపారు. అనంతరం డీఈవో నారాయణ రెడ్డి మండలంలోని పాటిమట్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించి పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈవో శ్రీధర్, హెచ్ఎం మన్నె అగ్గిరాములు, కస్తూర్బా ఎస్ వో యాదమ్మ ఉన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మూడోసారి సీఎం కేసీఆర్ టిక్కెట్ కేటాయించిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు సుర్కంటి రాంరెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, బొడిగె ఆనంద్‌గౌడ్, తూర్పింటి యాదయ్య, బాతరాజు లింగస్వామి, చెన్నగోని వెంకటేశం, బాతరాజు యాదయ్య, పిట్టల శంకరయ్య, మహేందర్, రమేశ్, లింగస్వామి, సలీమ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు, ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మూడోసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు మంగళవారం పట్టణకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ సునీత మహేందర్ రెడ్డి కి కెసిఆర్ ఆశీస్సులతో మూడోసారి టికెట్టు కేటాయించినందుకు బీఆర్ఎస శ్రేణులు తరఫున పార్టీ అధినేత కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 కొబ్బరికాయలను కొండ కింద వైకుంఠ ద్వారం వద్ద కొట్టి లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ,మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, తేల్పూరు శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు పెలిమిల్లి శ్రీధర్ గౌడ్, భాస్కర్ గౌడ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



వర్షం.. రైతుల హర్షం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో మంగళవారం వర్షం కురవడంతో రైతుల హర్షం వ్యక్తం చేశారు. 20 రోజుల నుండి వర్షాలు సకాలంలో కురవకపోవడంతో, రైతులు విత్తనాలు విత్తి తీవ్ర ఆందోళన చెందారు. మంగళవారం కురిసిన వర్షానికి భూమి తడవడంతో రైతులు పీల్చుకున్నారు . విత్తిన విత్తనాలు మొలకెత్తుతాయని హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో వర్షం కురవడంతో రోడ్లన్నీ జల మాయమయ్యాయి. వర్షాలు కురవడం వల్ల పచ్చదనం ఎపుగా పెరిగి పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని రైతులు తెలిపారు. పట్టణంలో దాదాపు 45 నిమిషాల పాటు వర్షం కురవడంతో భూమంతా తడిసిందని రైతులు తెలిపారు. వర్షం కారణంగా దాదాపు 20 నుండి 30 రోజులపాటు భూమిలో నీటి తాడి ఉంటుందని చెప్పారు.వర్షం కారణంగా పాఠశాలకు ఇబ్బంది కలిగిస్తుంది.ఆలేరు నుండి పట్టణవాసులు ఇతర ప్రాంతాలకు వర్షం కురవడంతో ప్రయాణాలు వాయిదా వేసుకున్నారు. వర్షం కారణంగా ద్విచక్ర వాహనా దారులు ప్రయాణాలు రద్దు చేసుకున్నారు.

పిచ్చికుక్కల దాడిలో 15మేకలు మృత్యువాత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మేకల మందపై పిచ్చికుక్కలు దాడి చేయగా 15మేకలు మృతిచెందాయి. ఈ సంఘటన సోమవారం రాత్రి చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామపంచాయతీ శేరిల్లలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పరిధిలో రైతు గుండెబోయిన లక్ష్మయ్య యాదవ్ కు చెందిన మేకల మందపై సోమవారం రాత్రి పిచ్చికుక్కల దాడి చేశాయి. దీంతో 15 మేకలు మృతిచెందాయి. వెటర్నరీ డాక్టర్ పృథ్వీరాజ్ పంచనామా చేసి సుమారు 3లక్షల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఆలేరు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ టికెట్ కేటాయించాలని కోరుతూ మంగళవారం గాంధీభవన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తన సేవలను గుర్తించి ఆలేరు అసెంబ్లీ టికెట్ కేటాయిస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆయన వెంట ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న డీవీఎన్‌రెడ్డి

•కిడ్నీ బాధితునికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని ఎల్మగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ దాచిరెడ్డి వెంకట్‌నర్సింహారెడ్డి కిడ్నీ బాధితుడు సాజిద్‌కు లక్ష రూపాయల సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. నల్గొండ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ హలీం సాజిద్ కు రెండు కిడ్నీలు చెడిపోయాయి.అతని తల్లి ఒక కిడ్నీ ఇస్తానని తెలపడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ద్వారా బాధితుడి విషయం తెలుసుకొని ఆయన వెంటనే స్పందించారు.హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాజిద్‌కు లక్ష రూపాయలు సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఆపరేషన్‌కు దాదాపు11లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ డాక్టర్లు తెలిపారు.సహాయం అందజేసిన దాచిరెడ్డి మాధవరెడ్డి కుమారుడు వెంకట్‌నర్సింహారెడ్డికి రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

పోలీసు అధికారులను విధుల నుంచి తొలగించాలి

నవతెలంగాణ-దేవరకొండ

గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించి,బాధిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అర్ధరాత్రి ఎల్బీనగర్ పోలీసుల థర్డ్ డిగ్రీలో తీవ్రంగా గాయపడ్డ లక్ష్మీ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే,ఆమె పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన తీరు అమానవీయమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూనాయక్. జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నర్సింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, కల్యాణ్‌నాయక్, గుండాల అంజయ్య,నరేందర్‌రెడ్డి, శంకర్, తిరుపతిగౌడ్, సోమిడి రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-నకిరేకల్

లైన్స్ క్లబ్ సెంటీనియల్ ఆధ్వర్యంలో మంగళవారం మారడు పెద్దమ్మ శెట్టి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు లైన్స్ క్లబ్ డిస్టిక్ కమిటీ చైర్పర్సన్ మారిడి చంద్రశేఖర్ శెట్టి సహకారంతో స్థానిక వివిఎం పాఠశాలలో విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఒంటె పాక సోమేశ్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ ఖండాల వెంకటరెడ్డి, కార్యదర్శి వై శ్రీనివాసులు, సభ్యులు ఆర్ రవీందర్ రెడ్డి, టీ సైదులు, మారడి ప్రేమ, బ్రహ్మదేవుర రమేష్, ప్రధానోపాధ్యాయులు భద్రయ్య,పాల్గొన్నారు.

23న వేముల వీరేశం అభిమానుల ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ టికెట్లను ప్రకటించిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు మంగళవారం సంయుక్త ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన అన్యాయానికి భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి పెద్ద ఎత్తున స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశానికి వీరేశం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు సకాలంలో హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వీరేశం శాసనసభ్యునిగా పోటీ చేసే అవసరం ఉన్నందున భవిష్యత్తు రాజకీయ అడుగులువేసేందుకు ఈ సమావేశం కీలకపాత్ర పోషి స్తుందన్నారు. ఈ సమావేశానికి పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

రెండవ ఏఎన్ఏంల దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత 18 రోజులుగా దీక్ష చేస్తున్న రెండవ ఏ ఎన్ ఎం లకు ఈరోజు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సంఘీభావం తెలిపారు. ముందుగా ఏఎన్ఎంల జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఇరువురు నాయకులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్,యువజన నాయకులు ముచ్చాల మనోజ్, జువ్వగాని శ్రీధర్, సాల్వేర్ ఉపేందర్, ఎండి.శానూర్ పాల్గొన్నారు.

కంప చెట్లను తొలగించిన ఎంపీటీసీ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలం కూనూరు గ్రామంలోని చెరువు కట్టపై ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప, ఇతర అనవసర చెట్ల వలన రహదారి పూర్తిగా మూసుకుపోగా మంగళవారం కునూరు ఎంపీటీసీ పాశం శివా నాంద్ తొలగించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ చెరువు పైనుంచి వ్యవసాయ రైతుల దారి గుండా వ్యవసాయానికి వెళ్లే రైతులు, గౌడ సోదరులు, మత్స్యకారులు, స్థానిక పరిశ్రమలకు వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారడంతో గ్రామస్తులు, రైతులు స్థానిక తన దృష్టికి తీసుకెళ్లగా సొంత నిధులతో జేసీబీ సహాయంతో 6 గంటల పైగా చెరువు కట్టపై మొత్తం దాదాపు ఒక కిలోమీటర్ మేర అనవసర చెట్లు తొలగింపు చేపట్టారు.

హెల్త్ క్యాంప్ ఏర్పాటు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ లో సిలివేరు మౌనిక శేఖర్ అధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. మండల వైద్యాధికారి డా. గట్టు కిరణ్ కుమార్ మాట్లాడుతూ వార్డులోని ప్రజలకి హెల్త్ చెకప్ చేసి బీపీ షుగర్, డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ సంబంధిత వాటి గురించి పలు సూచనలు చేశారు. రక్త పరీక్షలు నిర్వహించారు. వార్డులో పరిస్థితిని తెలియపరచగానే క్యాంపు ఏర్పాటు చేసిన డాక్టర్ కిరణ్ కుమార్ కు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-పెదవూర

సాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామానికి చెందిన 50 మంది మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లోని జానారెడ్డి, జయవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు.ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటిలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరు కాపు ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- మునుగోడు

ఈ నెల 27 న హైదరాబాద్ లో జరిగే మున్నూరు కాపు ప్లీనరీ సభని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర యువజన నాయకుడు అమర్ పటేల్ అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఈ ప్లీనరీ సభకు పార్టీలకి అతీతంగా వచ్చి విజయవంతం చేసి మున్నూరు కాపుల ఐక్యతను చాటి చెప్పాలన్నారు.

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే ఖరారు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి కేటాయించడం సంతోషకరమన్నారు ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కావడం ఖరారు చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాక రాఘవపురం సారాజుపేట గ్రామాలలో శివాలయం సోమేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి కేటాయించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, గ్రామ సర్పంచులు ఆరుట లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,బక్క రాంప్రసాద్ ,బండ పద్మ పర్వతాలు ,గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి ,బండ మహేందర్, మల్లేష్ టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు భానుచందర్, ఎస్ఎంసి చైర్మన్ రాజబోయన కొండల్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ ,వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు ,పసుపుల సురేష్ ,దూడల శ్రీధర్ ,సీనియర్ నాయకులు పరిదే సంతోష్, మురిగాడి అశోక్ ,అంజయ్య, సంపత్ ,రాజు ,రవి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షున్ని కలిసిన ఆలేరు కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో రాఘవపురం ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ఉటుకూరి సురేష్, కర్రె అజయ్, శివశంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన చేనేత కార్మికులకు జియో ట్యాగ్ ఇవ్వాలి

నవతెలంగాణ - చండూర్

చండూరులోని అర్హులైన చేనేత కార్మికులందరికీ జియో ట్యాగ్ నెంబర్లు కేటాయించాలని చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోల్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. చండూరులో కొందరు కార్మికులు మగ్గాలు కలిగి ఉన్నప్పటికీ జియో ట్యాగ్ నెంబర్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే టై అండ్ డై చేస్తున్న కార్మికులకు కూడా జియో ట్యాగ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏలె శ్రీనివాస్, రాపోలు వెంకటేశం, సంగెపు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కర్నాటి శ్రీనివాసులు, చెరిపల్లి కృష్ణ, సహాయ కార్యదర్శులు వర్కాల విజయ్ కుమార్, రావిరాల అశోక్, చెరిపల్లి నరేష్, కోశాధికారి కర్నాటి యాదయ్య, అధికార ప్రతినిధి రాపోలు జగదీశ్వర్, ముఖ్య సలహాదారు చెరుపల్లి వెంకటేశం, హైదరాబాద్ ఇన్చార్జి చిలుకూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవ తెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, ఇతర కార్మికుల కు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజిలో పనిచేసే కార్మికులకు నాలుగు నెలలు గా వేతనాలు రాకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ ను ఎన్నిసార్లు కలిసిన ప్రయోజనం లేదని అన్నారు.జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండీ జకీర్, అండాలు, చెంద్రమ్మ స్వర్ణ, జానయ్య, విజయ, రేణుక, కవి,త చంద్రమ్మ, కోటేశ్వరి ,సీత, లక్ష్మి, శిల్ప, జమీర్, శ్రీను, కోటేశ్వరి, శిల్ప ,కృష్ణవేణి కరుణ, ఇద్దమ్మ, మంగమ్మ, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముస్తాబవుతున్న ముత్యాలమ్మ ఆలయం

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 23 నుండి 27 వరకు మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జరగనున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవానికి ముత్యాలమ్మ తల్లి ఆలయం ముస్తాబైనట్టు ఆలయ నిర్మాణకర్త ఏనుగుతల చంద్రయ్య, గ్రామ ఆలయ ఉత్సవ కమిటీ మంగళవారం పేర్కొన్నారు.దాదాపుగా 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయ ప్రారంభోత్సవం, ముత్యాలమ్మ తల్లి, పోతరాజుల విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం నుండి శనివారం వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులందరూ అమ్మవారికి జరిగే పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములను పొందవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



సైనిక డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ -భువనగిరి

బీబీనగర్ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళ డిగ్రీ కళాశాలలో డిగ్రీ లో 30 ఎస్సీ కేటగిరీకి చెందిన సీట్లు ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీఏ (హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్), బీకాం(కంప్యూటర్స్), బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, మైక్రోబయాలజీ, జువాలజీ) సెక్షన్లలో 23 ఆగస్టు నుండి 26 ఆగస్టు వరకు 2023- స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయి. ఐదేళ్ల ఎమ్ఏ ఎకనామిక్స్ కోర్సులో 18 ఖాళీలు ఎస్సీ విభాగంలో ఉన్నాయని తెలిపారు. ఈ కోర్సు కు 26 తేదీన స్పాట్ అడ్మిషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఆసక్తిగల ఎస్సీ మహిళా అభ్యర్థులు 152 సెంటీమీటర్లకు తగ్గకుండా ఎత్తు కలిగిన వారై ఉండాలి. కంటి చూపు దోషం లేకుండా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉదయం 7 గంటల నుండి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 100, 400 మీటర్లు పరిగెత్తాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా మెడికల్ ఫిట్నెస్, సైకోమెట్రీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటాయి. స్పోర్ట్స్ డ్రెస్, ట్రాక్ షుస్ లతో రావడం వల్ల పరిగెత్తడానికి సౌకర్యంగా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల వారైతే రూ. 1,50,000 వరకు, పట్టణ ప్రాంతాల వారు రెండు లక్షల లోపు ఆదాయం కలిగిన వారై ఉండాలన్నారు. ప్రవేశ ప్రక్రియకు హాజరు అయ్యేవారు ఇంటర్మీడియట్ మేమో, టెన్త్ మెమో, ఆదాయ ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ పత్రాలు తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సృజన్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్ఎస్‌యూఐ తుంగతుర్తి అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పొన్నాల సృజన్‌ను ఎన్నుకున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ఎన్ఎస్‌యూఐ స్టేట్ ప్రెసిడెంట్ బల్మూరు వెంకట్‌కు,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, చెవిటి వెంకన్నయాదవ్‌కు ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల హృదయాలలో నిలిచిన గద్దర్

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పాట ఉన్నంతకాలం ప్రజల హృదయాలలో గద్దర్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యాతాకుల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజా యుద్ధనౌకగద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటే ప్రాణంగా చివరి వరకు నిలిచిన ఏకైక కళాకారుడు గద్దర్ అన్నారు.తన ఆటా పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రపంచంలో ఆయన్ను మించిన కళాకారులు మరొకరు లేరన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు కృషి చేయాలని కోరారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు ములకలపల్లి శ్రీను, నారి రాములు, ములకలపల్లి నాగయ్య, ఎల్లయ్య,బొడ్డువెంకన్న,యాతాకులపరమేష్, రాములు, ఓంకార్, జయమ్మ, మహేశ్వరి, ముత్యాలి, రాజమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైదిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ రావడం పట్ల సంబురాలు

నవతెలంగాణ-మఠంపల్లి

బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డికి టికెట్ రావడం పట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల కమిటీల సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

29న చలో హైదరాబాద్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి కోరారు.మంగళవారం మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన పాతసూర్యాపేటలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూరారపు వెంకన్న,హమాలీఫెడరేషన్ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి,దొడ్డు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మద్దిరాల

ఎమ్మెల్యే గాదరికిశోర్‌కు మూడోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కిశోర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పాలబిందెల శ్రీను, గోల్కొండ మల్లేష్,రాజు,రమేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తికి అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన జాబితాలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మళ్లీ పోటీ చేసి అవకాశాన్ని వచ్చినందుకు అభినందిస్తూ చెరువుగట్టు ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి మంగళవారం ఆయన స్వగృహంలో శాలువా కప్పి గజ మాలతో సత్కరించారు . కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం కింద రూ.5 లక్షలివ్వాలి

నవతెలంగాణ-కేతెపల్లి

గృహలక్ష్మి పథకం కింద పేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే 5.లక్షలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోళ్ల నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం వెంటనే ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ,మండల కార్యదర్శి చింతపల్లి లూర్తుమారయ్య,సీనియర్ నాయకులు లక్క పాక రాజు, కోట లింగయ్య, కూకుట్ల శోభన్ , గుండ గాని శ్రీను, చౌగోని నాగయ్య, చెరుకు సత్తయ్య, కర్ర బాలయ్య పాల్గొన్నారు.

షోయబుల్లాఖాన్ ఆశయాలను యువత సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

షోయబుల్లాఖాన్ ఆశయాలను యువత సాధించాలని బాపూజీ గ్రంథాలయ చైర్మెన్ షేక్ రహీం,యూత్ నాయకులు బత్తుల ఉపేందర్ అన్నారు.మంగళవారం బాపూజీ గ్రంథాలయంలో సొషల్ యాక్టివిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, నిర్భయ జర్నలిస్టు షోయబ్‌ఉల్లాఖాన్ 75వ వర్ధంతినుద్దేశించి ఆయన మాట్లాడారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో కల్పడాన్ని సమర్థిస్తూ నిజాం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేశారన్నారు.చివరికి నిజాం కాలం నాటి పాలకుల చేతిలో హత్యకు గురై అమరుడయ్యారన్నారు. పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడిన విశాల భావాలు కలిగిన జర్నలిస్టు అన్నారు.అనంతరం షోయబ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ యాక్టివిస్ట్ కన్వీనర్ షేక్‌మునీర్, సుభాని, ముస్తఫా, రాజేష్, యూసఫ్, ముస్తాక్,సాయి,నాగరాజు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌లను విస్మరించడం కేసీఆర్‌కు తగదు

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ సోమవారం విడుదల చేసిన ఎమ్మెల్యే టికెట్ల జాబితాలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కరరావు అన్నారు. మంగళవారం పట్టణంలో ముదిరాజ్ కులస్తులతో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ముసి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు టి రామయ్య, సారగండ్ల సత్తయ్య, తమ్మన బోయిన వీరబాబు, నారాయణపురం గ్రామ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, అల్లి వీరబాబు, మత్స్య పారిశ్రామిక సంఘం సూర్యాపేట జిల్లా డైరెక్టర్ కాకి సీతారాములు, వేముల పుల్లయ్య, నాయిని మల్లయ్య, చాపల శ్రీను, మూసి మట్టయ్య, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

గద్దర్ అన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం భాహిరంగ సభను విజయవంతం చేయాలని ఓయూ జేఏసీ చైర్మెన్ కందుల మధు, టీఎస్‌యూ ప్రెసిడెంట్ ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్ అన్నారు.మంగళవారం ఆరు మండలాల ఉద్యమ నాయకులతో స్థానిక మార్కెట్ కమిటీ గెస్ట్‌హౌస్‌లో విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో పోలంపల్లి బాబు,బాలేబోయినఉపేందర్,బత్తుల కిట్టు,సైదులు జనసేన నరేష్,చట్టు భాను,మామిడి భాస్కర్,మేకల వీరబాబు,నవీన్,సాయి,విక్రమ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌సీపీఎస్‌ఈఓ పోరాటం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌సీపీఎస్‌ఈఓ పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాందాస్ అన్నారు.మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్రలోకియానాయక్, సైదానాయక్, లింగారెడ్డి,చంద్రయ్య, గోవర్ధన్,దయాకర్, సీతారాం, శ్రీనయ్య,గోవర్ధన్, సమ్రీన్, నిర్మల, దేవి పాల్గొన్నారు.

యాదవుల యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఈనెల 25న హైదరాబాదులో నిర్వహించే యాదవుల యుద్ధభేరి సభ వాల్‌పోస్టరును మంగళవారం పట్టణంలోని డాక్టర్స్‌కాలనీలో యాదవుల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ జటంగి వెంకటనరసయ్యయాదవ్, నోముల జనార్ధన్, మిర్యాలగూడ యాదవ్ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీయాదవ్, గౌరవ అధ్యక్షులు చింతల చెరువు లింగయ్యయాదవ్, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, శంకర్, దూపల్లి సైదులుయాదవ్, అంజియాదవ్, వంశీయాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటేసే విధానంపై అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ లు, పట్టణాలు, నగరాల్లో ఓటర్లకు ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ పై ఓటు వేసే విధానం పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా మండల పరిధిలోని . నార్కట్ పల్లి, చిన్న నారాయణ పురం గ్రామాల్లో మంగళవారం ఓటర్లకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో. కార్యక్రమ ఇంచార్జి లు ఏపీఎం డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్, ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ , అజాం ఖాన్, లు. అంగన్వాడి టీచర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

మూడవసారి తుంగతుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరికిషోర్‌కుమార్‌ను ప్రకటించిన తర్వాత మొదటిసారిగా నియోజకవర్గంలోని అర్వపల్లి మండలకేంద్రంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నియోజకవర్గ ప్రస్తుత శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ నిర్వహించి నాగారం మండలం మీదుగా తిరుమలగిరి పట్టణ కేంద్రంలో శాసనసభ్యులు నివాసానికి స్వాగతంతో భారీ బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

మంత్రి, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

కేసీఆర్ సారథ్యంలో సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌లకు బీఆర్ఎస్ టికెట్ కేటాయించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా తిరుమలగిరి మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో వారికి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేనిస్రవంతిసతీష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య, జిల్లా నాయకులు దూపటి రవీందర్, కౌన్సిలర్లుబత్తుల శ్రీనివాస్, గిలకత్తుల రాముగౌడ్, నాయకులు సందీప్‌నేత, యాకుబ్‌నాయక్, కందుకూరి బాబు, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో గణితం బోధించుటకు ఎమ్మెస్సీ బీఈడీ మ్యాథ్స్ చేసిన అభ్యర్థులు ఆగస్టు 24,25 తేదీలలో తమ విద్యా అర్హత పత్రాలతో డెమోకి హాజరు కావాలని ఆ స్కూల్‌ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ మంగళవారం తెలిపారు.ఎంపికైన ఉపాధ్యాయులు 9 నుండి 12వ తరగతి విద్యార్థులకు గణితం బోధించాల్సి ఉంటుందని, అవర్‌లీ బేస్డ్ కింద నెలకు రూ.18 వేల వేతనం ఉంటుందని పేర్కొన్నారు.వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ 9618066984 ను సంప్రదించాలని కోరారు.

డ్రై డే పాటించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామీణ ప్రాంతాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, పంచాయతీ కార్యదర్శి ఎండి.సుభానుద్దీన్, పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ డ్రై డే పాటించాలని వివరించారు. మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్ వినియోగం, ఇంట్లో ఉన్న కుళాయిలు, ప్రతి శుక్రవారం మంగళవారం శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వేముల లక్ష్మి, లొడంగి లక్ష్మి, ప్రజ్ఞాపురం ఉమా, నీలిమ, విజయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్, డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కళాశాలలో వివిధ గ్రూపులలో మిగిలిన సీట్లకు ఈనెల 24న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆర్సిఓ షకీన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు పొందు విద్యార్థులు సూచించిన తేదీన ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల న్యూ బాలికల గురుకుల పాఠశాల (రెడ్డి హాస్టల్) నందు దరఖాస్తు చేసుకోవాలని ఒరిజినల్ సర్టిఫికెట్లతో విద్యార్థులే స్వయంగా హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 08682 – 22 4566 నువ్వు సంప్రదించాలని తెలిపారు.

సినీనటుడు చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉబ్బేపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ (హరిజనవాడ) ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నోట్ పుస్తకాలు, పండ్లు, కేక్లను పంపిణీ చేశారు.32 సంవత్సరాలుగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలను వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్న విషయం పాఠకుల విధితమే. మెగాస్టార్ చిరంజీవి మీద ఉన్న అభిమానంతో అసోసియేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వెంకన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల పరమేశ్వరి, పోలేపల్లి నాగమణి, సోమగాని శ్రీను, దైదరాణి, సైదులు, దుర్గాప్రసాద్, అమృతంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సమ్మె నోటీస్ ఇచ్చిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ వైద్య సిబ్బంది మంగళవారం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ కు సమ్మెనోటీస్ ఇచ్చారు. అర్బన్ హెల్త్ సెంటర్లో పీహెచ్ఎం, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషియన్లు,ఫార్మసిస్టులు, అకౌంటెంట్లు, సపోర్టింగ్ స్టాఫ్, ముగ్గురు మెడికల్ అసిస్టెంట్లు, వాచ్ మన్, స్వీపర్, బస్తీ దవాఖానాలో స్టాఫ్ నర్సు, సపోర్టింగ్ స్టాఫ్, బ్లడ్ బ్యాంగ్, డీఈవో, ల్యాబ్ అటెండర్, ఎస్ఎన్సీయూ డీఈవో, సెక్యూరిటీ గార్డ్స్ తదితరుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీస్ లో కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు సుజాత, ఫార్మసిస్టు తేజస్విని, ల్యాబ్ టెక్నిషియన్ జనార్దన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మధు, ఆయుష్ అటెండర్ వెంకన్న, ఆయా లలిత తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, సునీత దంపతుల కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో మంగళవారం శివాలయంలోని ఆంజనేయస్వామికి, ముఖ్యమంత్రి,కెసిఆర్, శోభ , రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి. సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతుల గోత్రనామాలతో మంగళవారం ఆలేరు బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం ఆకు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సయ్యద్ హజరత్ జిందాషా మదర్ బాబా దర్గాలులో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ, ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు ,మార్కెట్ డైరెక్టర్ పాశికంటి శీను, పత్తి వెంకటేష్, కుండే సంపత్, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సరాబ్ సంతోష్, దయ్యాల సంపత్, బీజని మధు కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూతాటి అంజన్, ఎండి ఫయాజ్, విజమాల్ , కుమారస్వామి,ఆలేటి అరుణ,చిట్టిమిళ్ల జలంధర్, బాసాని ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో బీజేపీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయాలని మునుగోడు నియోజకవర్గం సమన్వయకర్తగా విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర విజయపురి ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి బసవగౌడ పాటిల్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని పద్మశ్రీ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ ముఖ్య నాయకుల ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. ముచ్చటగా మూడోసారి దేశంలో నరేంద్రమోడి నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు బిక్షమాచారి, బత్తుల జంగయ్యగౌడ్, బాతరాజు సత్యం, చలమల్ల యాదిరెడ్డి, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ, రాజపేట అశోక్‌గౌడ్, కాసుల వెంకటేశం, బుడ్డ సురేశ్, భావనారుషి, రవీందర్, అంజయ్య, రంగయ్య, నర్సింహా పాల్గొన్నారు.

'ఆలేరులో కాషాయ జెండా ఎగరడం ఖాయం'

నవతెలంగాణ -తుర్కపల్లి

ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని కర్ణాటక ఎమ్మెల్యే చంద్రు కె .లమాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సూదగాని హరి శంకర్ గౌడ్ ,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ,జోనల్ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన రాఘవుల నరేందర్, తుర్కపల్లి మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి డొంకైన రాజు గౌడ్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, యాట పోచమని పెంటయ్య ,జక్కుల శ్రీవాణి వెంకటేష్, బొమ్మలరామారం మండలం ఇన్చార్జ్ ధ్యాన బోయిన సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు ,ఆకుల రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు పాల్గొన్నారు.

చేవెళ్ల దళిత గిరిజన డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 26వ తేదీన చేవెళ్లలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ దళిత గిరిజనులకు విజ్ఞప్తి చేశారు. సభ విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లా వద్ద నిర్వహించిన పత్రికా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాబోవు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో దళిత గిరిజనులకు చేయనున్న మేలును, సంక్షేమ పథకాలను, దళిత గిరిజనుల భవిష్యత్తు బాగు చేయడం కోసం నిర్వహించబోయే కార్యక్రమాలను క్రోడీకరిస్తూ రూపొందించిన దళిత గిరిజన డిక్లరేషన్ ను ప్రకటించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు అందే నరేష్ ,భువనగిరి మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, భువనగిరి పట్టణ అధ్యక్షులు కుంచ%శీ% రాజు, పోచంపల్లి అధ్యక్షులు కుక్క బాలనరసింహ, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గోపి శ్రీనివాస్, రాజపేట మండల అధ్యక్షులు ఎర్రోళ్ల బాబు, నాయకులు ఎర్ర మహేష్ ,మంద శివ, పాండాల శరత్, బుగ్గ రమేష్, పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రధానమైనది

నవ తెలంగాణ- భువనగిరి

తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రధానమైనదని వక్తలు పేర్కొన్నారు. మంగళవారంభువగిరిలోని పాత వివేరా ఫంక్షన్ హాల్ లో గద్దర్ సంతాప సభ ఘనంగా జరిగింది. సభలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,గాదె ఇన్నయ్య,నాగారం అంజయ్య,బట్టు రామచంద్రయ్య,బెల్లి చంద్ర శేఖర్, ప్రజా కళామండలి నేత రాజ నర్సింహ ప్రసంగించారు.



సంతాప సభకు రావి సురేందర్ రెడ్డి,అధ్యక్షత

వహించారు. ఈ సందర్భంగా భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ మరి దశ తెలంగాణ ఉద్యమం లో గద్ద పాత్ర ప్రధానమైనదిగా తెలిపారు.గద్దర్ కు భువనగిరి తో విడదీయలేని సంబంధం ఉందన్నారు. సమన్వయకర్తగా శేక్ హమీద్ పాష వ్యవహరించిన ఈకార్యక్రమంలో శ్రీనివాసచార్యులు,డి బాల నర్సయ్య, భువనగిరి శ్రీనివాస్ నేత పాల్గొన్నారు.



ఎవరిని కదిలిచ్చినా కన్నీరే

- సమస్యల పరిష్కారం కోసం పల్లెనిద్ర
- టిపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్లఐలయ్య

నవ తెలంగాణ -బొమ్మలరామారం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు ప్రభుత్వం విఫలమైందని,గిరిజన తండాలో అడుగడుగున సమస్యలతో బాధపడుతున్నారని టిపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని మైలారం కింది తండా లో పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు..ఎవరిని కదిలిచ్చిన కంటి నిండా నీరు వస్తుందని బాధపడ్డారు. కెసిఆర్ కు మద్యం దుకాణాలపై ఉన్న ప్రేమ గిరిజన తండాలో లేకపోయిందని విమర్శించారు. అడుగడుగునా సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న గిరిజన తండాల కోసమే పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ,పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో,తండాల్లో, పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు ఫామ్ హౌస్ లో గాఢ నిద్రలో పడుకున్న కేసీఆర్ ఎలక్షన్లు వస్తున్నాయనే ఓటమి భయముతో ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తున్నాడని,,కెసిఆర్ ఈసారి ఎన్ని డ్రామాలు వేసిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ జిమ్మిక్కులను తిప్పి కొడతారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తండా వాసులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.రాత్రి తండాలో కలియతిరిగి అక్కడనే బస చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, మహేష్ గౌడ్, హేమంత్ రెడ్డి, మోకు మధుసూదన్ రెడ్డి,శ్రీహరి, ఈశ్వర్, చీరసత్యనారాయణ, నందరాజ్ గౌడ్, సురేందర్ రెడ్డి, జూపల్లి శ్రీకాంత్, జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ ,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

- ప్రమాద బీమా కోసం ప్రీమియం చెల్లిస్తా
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హామీ

నవతెలంగాణ - భువనగిరి

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యు ఐజేయూ జిల్లా కమిటీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి భువనగిరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు ఈసందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలోనే యూనియన్ ప్రతినిధులు కలిసి ఇచ్చిన వినతి మేరకు అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు. కలెక్టర్‌కు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే గృహలక్ష్మి పథకంలో అర్హులకు రూ.3లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. విధినిర్వహణలో గాయపడిన, చనిపోయని జర్నలిస్టుల కుటుంబాలకు రూ10 లక్షల బీమా సహాయం కోసం ప్రీమియం పోస్టల్‌శాఖకు చెల్లిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. వెంటనే యూనియన్ తరపున ప్రీమీయం కోసం పేర్లు, వివరాలు అందజేయాలని ఎమ్మెల్యేకోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబనర్సింహులు, కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్,ఎలక్ట్రానిక్ మీడియ అధ్యక్షులు భువనగిరి మల్లేష్, వెలుగు స్టాప్ రిపోర్టర్ కందుకూరి సోమయ్య పాల్గొన్నారు.

పుస్తకాలు, గ్యాస్ పోయ్యి పంపిణీ

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మండలంలోని దోతి గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి మంగళవారం శ్రీ వైష్ణో దేవి ఫౌండేషన్ వారి సౌజన్యంతో గ్యాస్ పోయి, పిల్లలకు పుస్తకాలు, వాటర్ బాటిల్స్ వివిధ వస్తువులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిల్ల స్వప్న రాం రెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్ రెడ్డి,పగిల్లా రాం రెడ్డి,రావుల శేఖర్ రెడ్డి, శ్రీ వైష్ణో దేవి ఫౌండేషన్ చైర్మెన్ పన్నాల రవీందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిలువేరు రమేష్ కోఆర్డినేటర్ గూదే లింగస్వామి,జనరల్ సెక్రెటరీ తూర్పుంటి శివప్రసాద్, సెక్రెటరీ గుర్రం రఘుమారెడ్డి,అంగన్వాడీ టీచర్ కందాడి సంధ్య,వార్డు సభ్యులు బడే ధనలక్ష్మి దేవేందర్, బొర్ర మహేందర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, గణం రమేష్,తుంగ బాల్ రెడ్డి, ఎల్లంకి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దామోదర్ రాజానర్సింహాకు శుభాకాంక్షలు జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

హైదరాబాద్ గాంధీ భవన్‌లో సిడబ్ల్యూసి శాశ్వత అహువాణితునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రిదామోదర రాజనర్సింహ నియమించినందున మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో ఆయన్ను మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యువజనకాంగ్రేస్ నాయకులు పడిగేల ప్రదీప్,దాసరి మధు పాల్గొన్నారు.

'115 అసెంబ్లీ సీట్లలో దళితులకు అన్యాయం'

నవతెలంగాణ- ఆలేరు రూరల్

బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ స్థానాల్లో దళితులకు అన్యాయం జరిగిందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు మంగళవారం మండలంలోని మంతపురి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దళితుల జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించకుండా దళిత సామాజిక వర్గానికి పూర్తిగా అన్యాయం జరిగిందని రేపు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కొంపెల్లి సందీప్ ,బంద్రు ఆంజనేయులు, జెనీమియా, నవీన్ ,సంతోష్, ప్రసాద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తుంగతుర్తి టికెట్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ-మోత్కూరు

కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ టికెట్ కోసం ఆశావహులు గాంధీభవన్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. తుంగతుర్తి టికెట్ కోసం ఇప్పటి వరకు నలుగురు నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. న్యాయవాది, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగంధర్ మంగళవారం తన దరఖాస్తును గాంధీభవన్ లో టీపీసీసీ ఎన్నికల కమిటీ అధికారి ప్రతాప్ రెడ్డికి అందజేశారు. ఇప్పటికే ఆయనతో పాటు కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గుడిపాటి నర్సయ్య, ఉమ్మడి నల్లగొండ టెలికాం బోర్డు మెంబర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇటికాలచిరంజీవి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్, కంటి డాక్టర్ వడ్డెపల్లి రవి దరఖాస్తు చేసుకున్నారు. తుంగతుర్తి నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించేనాయకులు ఎక్కువగా ఉండటంతో మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది.

వెండి శటగోపం బహూకరణ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామ పరిధిలో గల శ్రీ స్వయంభు పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన పొద్దుటూరు వంశస్థులు కీర్తిశేషులు ప్రొద్దుటూరి రాజేశ్వర్ సతీమణి నాగమణి, వారి కుమారులు ప్రొద్దుటూరి శ్రీనివాస్, నాగేందర్, ప్రశాంత్ కుమార్, మహేష్ కుమార్ వారి కుటుంబ సభ్యులు కలిసి స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం వెండి శతగోపురాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నరసింహ స్వామి ఉపాసనకులు భత్తిని రాములు గౌడ్, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, నాళ్ళ చందు సెట్, ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి జంగయ్య, జీట్ట చంద్రారెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.